ఆదివారం 9 ఫిబ్రవరి 2025

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

- 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది
- కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జోరో'లతో చతికిలపడింది.
- బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు
- టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి

బీజేపీ క్లీన్ స్వీప్

48 స్థానాలతో విజయకేతనం

70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జోరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది.

2



సీఎం రేసులో పర్వేష్ వర్మ

- గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు
- బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు
- జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు.

2

ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

- విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు
- ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా..
- బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా..
- ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్

2

ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

- ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు

2

వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం

- రైలులో మతిపోయే ఫీచర్లు!
- ముంబై-అహ్మదాబాద్ మధ్య ట్రయల్ రన్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు
- ప్రయాణంలో ప్రపంచస్థాయి అనుభూతులు అందించేలా డిజైన్
- భద్రతకు పెద్దపీట.. రైలులో 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు
- మొత్తం 1,128 మంది ప్రయాణించే వెసులుబాటు
- ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్త్‌లు, ఆన్‌బోర్డ్ వై-ఫై వంటి ఫీచర్లు

కులగణనకు చట్టబద్ధత

- కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్‌కు ఇప్పుడే తొందరలేదు
- ప్రధాని మోదీ ఓబీసీనే కాదని.... నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించారు
- ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరు
- ఓబీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కు,అర్హత రెండూ బీజేపీకి లేదు
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్

మంత్రివర్గ విస్తరణ కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతల ఆశలపై అధిష్ఠానం నీళ్లు చల్లింది. మంత్రివర్గ కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదరనందున ఇప్పుడప్పుడే కొత్త అమాత్యులకు చోటు లేదని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఎప్పుడనేది కూడా ఇప్పుడే చెప్పలేమన్నా రన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్...పలు అంశాలపై చర్చించారు. కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్‌కు ఇప్పుడే తొందరలేదన్న ఆయన... ప్రధాని మోదీ ఓబీసీనే కాదని....నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించారన్నారు. కులగణన పకడ్బందీగా చేపట్టామని... ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని ఆయన ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలతో కలుపుకుని ఓబీసీలు 51శాతం ఉంటే ఇప్పుడు 56 శాతానికి పైగా పెరిగింది. గతంలో 21శాతం ఉన్న ఓసీ ల సంఖ్య 15శాతానికి పడిపోయింది. ఇంత శాస్త్రీయంగా - మిగతా3లో

స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

- స్థానిక ఎన్నికల నగరా.. స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం
- ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వండి
- కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు
- ఇప్పటికే హైదరాబాద్‌లో ఎస్ఈసీ మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ , స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యం లో పోలింగ్ సిబ్బందిని నియమించు కోవాలని ఎన్నికల సంఘం - మిగతా3లో

మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

- ఉత్తరాదిలో కూటమి నేతల హవా!
- మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం
- అక్కడ మహాయుతి కూటమి విజయం
- తాజాగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరపున క్యాంపెయిన్
- ఇప్పుడు దేశ రాజధానిలో ప్రభుత్వ ఏర్పాటు దిశగా దూసుకెళుతున్న బీజేపీ
- దీంతో కూటమి నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందంటున్న రాజకీయ విశ్లేషకులు

రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

- పెండింగ్ బకాయిల పరిష్కారం చేయాలి
- రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలి
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి
- తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలి

హైదరాబాద్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే - మిగతా3లో



ఇబ్రహీంపట్నంలోని వైష్టవి గార్డెన్ లో నిర్వహించిన ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు తమ్మల కృష్ణ కుమార్తె శ్రీవల్లి,శివలోకేష్ వివాహ మహెూత్సవానికి ఇబ్రహీంపట్నం ప్రజా సేవకుడు జై శ్రీరాంరెడ్డి,రవిందర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం సాక్షి జర్నలిస్ట్ చండిశ్వర్,టివి:5సత్యనారాయణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

–ఇబ్రహీంపట్నం,తెలంగాణ గీతం

బీజేపీ క్లీన్ స్వీప్

న్యూఢిల్లీ: హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది. 2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ మోదీ, అమిత్‌షా టీమ్ అనుకున్న లక్ష్యం సాధించింది. ఢిల్లీ ఎన్నికలకు ముందే బడ్జెట్‌ను (ఫిబ్రవరి 1)న బడ్జెట్ ప్రవేశపెట్టడం, మధ్యతరగతి వర్గానికి ఊరట కలిగించడం సహా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ బీజేపీ ఉపయోగించుకుంది. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు, అబద్ధాలకోరును చూడలేదంటూ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ వివాదాన్ని సమర్థవంతంగా ప్రచారం చేసింది. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. యమునా జలాల్లో బీజేపీ విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణలను సైతం అంతే ధీటుగా తిప్పికొట్టింది. అవినీతికి చరమగీతం పాడతామని, అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలను భరోసా ఇవ్వగలిగింది. బీజేపీ 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేయగా, అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ

పాలిట శాపంగా మారాయి. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్టుగానే భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టంకట్టారు.

టాప్–3 ఔట్

అసెంబ్లీ ఎన్నికల్లో వెలివడిన ఫలితాలు ఆప్‌ను ఘోరంగా దెబ్బతీశాయి. టాప్–3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. మనీష్ సిసోడియా జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 600 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 19,000 కు పైగా ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ సీఎం అతిషి మాత్రం తన సమీప బీజేపీ అభ్యర్థి రమష్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

అభివృద్ధి గెలిచింది.. ప్రధాని మోదీ

బీజేపీ గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్రం మోదీ ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శక్తి అత్యున్నతమని, అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని అభివర్ణించారు. చారిత్రక విజయం అందించిన సోదరసోదరీమణులందరికీ అభినందనలు తెలిపారు. పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఢిల్లీ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకు కట్టుబడి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. రేయింబవళ్లు గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను చూసి గర్విస్తున్నానని ట్వీట్ చేశారు.

ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం: కేజ్రీవాల్

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎన్నికల్లో ఓటమి తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. గెలిచిన బీజేపీకి అభినందనలు తెలిపారు. పదేళ్ల పాటు ఢిల్లీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడ్డామని, ఇక ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చెప్పారు. ఎన్నికల్లో పోరాడిన ఆప్ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా కొనసాగుతోంది. మొన్న మహారాష్ట్రలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయగా, అక్కడ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. నిన్న ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరఫున ప్రచారం చేయగా... ఇప్పుడు బీజేపీ భారీ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళుతోంది. దీంతో మన నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా గతంలో జనసేనాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా లాతూర్, షోలాపూర్, పుణే, డెగ్లూర్, బల్లార్ పూర్ లలో ప్రచారం చేశారు. ఆయన క్యాంపెయిన్ నిర్వహించిన నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి విజయఢంకా మోగించింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున సీఎం చంద్రబాబు ప్రచారం చేశారు. ప్రధానంగా తెలుగు వాళ్లు ప్రభావితం చేసే నియోజకవర్గాల లో ఆయన పర్యటించారు. చంద్రబాబు క్యాంపెయిన్ చేసిన

సహద్ర, షాదారా, సంగం విహార్, విశ్వాస్ నగర్ వంటి ప్రాంతాల్లో కాషాయ పార్టీ లీడింగ్‌లో కొనసాగుతోంది. కాగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

గతంలో ఎన్నడూ లేనంతగా హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది.

అవినీతిపై సిట్...
పర్వేష్ వర్మ సంచలన ప్రకటన

న్యూఢిల్లీ: ఆప్ అద్మీ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై దర్యాప్తునకు 'సిట్' ఏర్పాటు చేస్తామని బీజేపీ సీనియర్ నేత పర్వేష్ వర్మ తెలిపారు. న్యూఢిల్లీ ఈస్ట్ నియోజకవర్గం నుంచి అరవింద్ కేజ్రీవాల్‌పై 4,000 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సాధించడంతో పాటు పార్టీ 48 సీట్లు కైవసం చేసుకోవడంపై మీడియాతో మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో 'సిట్' ఏర్పాటు ఒకటని చెప్పారు.

సీఎం ఎవరంటే..

పార్టీ ఎమ్మెల్యలతో సంప్రదించి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా పర్వేష్ వర్మ తెలిపారు. పార్టీ నిర్ణయం అందరికీ శిరోధార్యమని చెప్పారు. పార్టీ నాయకత్వం, ప్రధాని మోదీపై ప్రజలకు ఉన్న నమ్మకం వల్లే ఢిల్లీలో బీజేపీ ఘనవిజయం సాధించిందని అన్నారు. ఢిల్లీ ఓటర్లు, లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, మోదీ కృషి వల్లే గెలుపు సాకారమైందని తెలిపారు. పార్టీ చీఫ్ జేపీ నడ్డా, హెూం మంత్రి అమిత్‌షా విస్తృత ప్రచారం సాగించి కార్యకర్తల్లో నైతిక స్థైర్యాన్ని నింపారని ప్రశంసించారు. ఈ విజయం ప్రతి ఒక్కరి విజయమని అభివర్ణించారు.

ప్రాధాన్యతా క్రమాలు..

మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, ప్రభత్వ అవినీతిపై సిట్ ఏర్పాటు, యువనా రివర్ ఫ్రెంట్, కాలుష్యం తగ్గించడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటివి ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలుగా ఉంటాయని, అందరూ గర్వించదగిన రాజధానిగా ఢిల్లీని తీర్చిదిద్దుతామని చెప్పారు. 70 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, ఆప్ 22 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.

ఫిరాయించి పగ తీర్చుకున్నారు..

ఆ 8 నియోజక వర్గాలు బీజేపీకి ఎలా దక్కాయంటే..

దేశ రాజధాని ఢిల్లీలో దాదాపు 26 ఏళ్ల తర్వాత బీజేపీ అధికార పీఠం దక్కించుకుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంతో పాటు కార్యకర్తలు కూడా చెమటోడ్చి పని చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని విభేదాలు కూడా రచ్చ కెక్కి ఓటమికి కారణమయ్యాయి. గతేడాది ఆప్ ఎంపీ స్వాతి మలివాల్ చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేకెత్తించాయి. అలాగే ఆప్ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలు కూడా బీజేపీ విజయం కూడా పని చేశారు. దీంతో ఆ మొత్తం 8 నియోజక వర్గాల్లోనూ బీజేపీ అభ్యర్థులే గెలుపొందారు. ఢిల్లీలో పాలం, త్రిలోక్‌పురి, మదిపుర్, కస్తూర్బా నగర్, ఉత్తమ్ నగర్, బిజ్వాసన్, మెహ్రౌలీ, ఆదర్శ్ నగర్ అసెంబ్లీ స్థానాలను 2020 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుచుకుంది. అయితే తాజా ఎన్నికల్లో ఆప్ పార్టీ అధినాయకత్వం ఈ 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది. మొత్తం 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టింది. దీంతో ఆ ఎనిమిది మంది ఆప్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. బీజేపీ వారిలో ఒక్కరికీ సీటు ఇవ్వలేదు. కానీ, వారి సేవలను వినియోగించుకుంది. దీంతో తాజా ఎన్నికల్లో ఆ 8 నియోజకవర్గాల్లోనూ బీజేపీ జయకేతనం ఎగురవేసింది. అలా 2020లో ఆప్ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఆ 8 నియోజకవర్గాలు తాజా ఎన్నికల్లో బీజేపీ చెంతకు చేరాయి. తాజా ఎన్నికల్లో న్యూ ఢిల్లీ సీటు నుంచి పోటీ చేసిన కేజ్రివాల్ కూడా ఓడిపోయారు. అలాగే డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాతో పాటు పలువురు కీలక నేతలు కూడా ఓటమి పాలయ్యారు. పదేళ్ళ అధికారంలో కొనసాగిన ఆప్ పార్టీలో అంతర్గత విభేదాలు కూడా బీజేపీ ఘనవిజయానికి తోడ్పాటునందించాయి.

వందేభారత్ స్లీపర్ రైలు
ట్రయల్ రన్ విజయవంతం

విజయవంతంగా ట్రయల్ రన్స్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు సేవలు అందించేందుకు ముస్తాబవుతోంది. ప్రయాణికులను అత్యంత వేగంగా గమ్యస్థానాలకు చేర్చే ఈ రైలులో ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతం గా ఉండేలా డిజైన్ చేశారు. భారతీయ రైల్వేలో మైలురాయిగా మిగిలిపోనున్న ఈ రైలు ప్రయాణికులకు ప్రపంచస్థాయి అనుభూతిని అందించనుంది. రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డీఎస్‌వో) ఆధ్వర్యంలో వందేభారత్ స్లీపర్ రైలు విజయవంతంగా ట్రయల్స్ పూర్తిచేసుకుంది. ముంబై–అహ్మదాబాద్ మధ్య 540 కిలోమీటర్ల మేర ఈ ట్రయల్స్ నిర్వహించారు. భారత తొలి వందేభారత్ స్లీపర్ రైలు నిర్మాణాన్ని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ గతేడాది డిసెంబర్ 17న పూర్తిచేసింది. సెమీ స్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో చైర్ కార్లు అందుబాటులో ఉండగా, స్లీపర్ రైళ్లను సుదూర ప్రాంతాలు ప్రయాణించేలా డిజైన్ చేశారు. ప్రయాణికులు హాయిగా నిద్రించేందుకు అత్యున్నత సాంకేతికతతో బెర్త్‌లను డిజైన్ చేశారు. భద్రతా ఫీచర్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. అలాగే, స్మూత్ ట్రావెల్ అనుభూతి లభిస్తుంది. వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఈ ఏడాది ఏప్రిల్–డిసెంబర్ మధ్య మరో 9 రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. వందేభారత్ రైళ్ల ఉత్పత్తి 2026–27 నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభం కానుంది. రైలులోని 16 కోచ్‌లను ఏసీ ఫస్ట్ క్లాస్, ఏసీ 2 టయర్, ఏసీ 3 టయర్లుగా విభజించారు. ఈ రైలు పూర్తి సామర్థ్యం 1,128 మంది. రైలులో క్రాష్ బఫర్లు, డీఫార్మేషన్ ట్యూబ్‌లు, ఫైర్ బారియర్ వాల్ ఉన్నాయి. అలాగే, ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్త్‌లు, ఆన్‌బోర్డ్ వై–ఫై అందుబాటులో వుంటాయి. ఈ రైలుకు కవచ్ (రైలు ప్రమాదాల నుంచి నివారించే వ్యవస్థ) కూడా ఉంది. కాబట్టి ప్రయాణికుల భద్రత విషయంలో ఆందోళన అవసరం లేదు. ఫైర్ డిటెన్షన్ వ్యవస్థ కూడా

కులగణనకు చట్టబద్ధత

-మొదటిపేజీ తరువాయి

లెక్కలు ఉన్నా....విపక్షాలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవులు అన్ని వర్గాల్లో ఉన్నారు కాబట్టి వారిని...జైన్‌లు,సిక్కులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు కాబాట్టి వారిని ప్రత్యేకవర్గంగా లెక్కకట్టలేదని సీఎం తెలిపారు.ముఖ్యమంత్రి పీఠాన్ని ఓబీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కు,అర్హత రెండూ బీజేపీకి లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో అధిష్టాన పెద్దలను కలిసిన అనంతరం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం....సీఎం పీఠం బీసీలకు ఇవ్వాలంటున్న బీజేపీ..రెండు తెలుగురాష్ట్రాల్లో వారి అధ్యక్షులను మాత్రం అగ్రవర్ణాలకు కట్టబెట్టిందన్నారు. బీసీలను తప్పించి మరీ చేజిక్కించుకున్నారన్నారు. బీసీలైన బండి సంజయ్ అధ్యక్ష పదవిని, సికింద్రాబాద్ నుంచి ఎప్పుడూ గెలుపొందే దత్తాత్రేయ నుంచి లోక్‌సభ స్థానాన్ని లాగేసుకున్నది కిషన్‌రెడ్డేనన్నారు. బీజేపీ శాసనసభాపక్షం నేత మహేశ్వర్‌రెడ్డిని కూడా కిషన్‌రెడ్డే నియమించారని సీఎం గుర్తు చేశారు. వాళు పదేపదే చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఓబీసీ కాదని... నాడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని ఆయన కన్వర్ట్ అయ్యారన్నారు. 2001 వరకు అగ్రవర్ణాల్లో ఉన్న ఆయన కులాన్ని ఆయన సీఎం అయిన తర్వాత బీసీల్లో కలిపారని గుర్తు చేశారు.ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఉన్నా వారి సంఖ్య ఖచ్చితంగా లేకపోవడం వల్ల ఈ రిజర్వేషన్ల అంశంలో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని...ఇప్పుడు కులగణన ద్వారా ముస్లింల సంఖ్య తేల్చడంతో ఈ లెక్కలు కోర్టుకు సమర్పిస్తే...వారికి న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందుతాయన్నారు. తాజా లెక్కల ప్రకారం ముస్లింలలో 10.08శాతం ఓబీసీలు ఉన్నా...వారికి బీసీ-ఈ కిందఇచ్చిన 4శాతం రిజర్వేషన్ మాత్రమే వర్తిస్తుందని...అందువల్ల ఓబీసీలు భయపడాల్సిన పనిలేదని సీఎం తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే మొత్తం తప్పుల తడకన్న సీఎం రేవంత్‌రెడ్డి....ఎస్సీ ఉపకులాలు 82 ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెప్పారని వాస్తవంగా ఉన్నది 59 అన్నారు. ఎలాంటి తప్పులు తలెత్తకుండా శాస్త్రీయంగా సర్వే చేయడం వల్లే 50 రోజులు పట్టిందన్నారు. ఈ కులగణనకు త్వరలోనే చట్టబద్ధత తీసుకొస్తామన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జ్యుడిషియల్ కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేశాం తప్ప....ఇందులో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం ఏమిాలేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదని...ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మినహాయించిన తర్వాత 50 శాతం లోపు మిగిలిన రిజర్వేషన్ల ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినందున బీసీలకు ఇవ్వలేమన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే మాత్రం రాజ్యాంగ సవరణ చేయాల్సిందేనన్నారు. అందుకే మేం పార్టీ తరఫున ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పలేదని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. బీసీ కులగణనపై మండల,జిల్లా,రాష్ట్రస్థాయిలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం అమోదం తర్వాతే కులగణన చేపట్టామన్నారు.బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలన్న తొందరేమీ తనకు లేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. వ్యవస్థలన్నీ చట్టప్రకారం తమ పని తాము చేసుకుంటూపోతాయన్నారు.

కరెంట్ కోతలు షురూ...

హైదరాబాద్ : తెలంగాణ లో విద్యుత్తు కోతలు మళ్లీ మొదలయ్యాయి. ఇవి అనధికారిక కోతలని అంటున్నారు. గతంలో ఎన్నడూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగేది కాదు. కానీ ప్రతి రోజూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. హైదరాబాద్ నగరంలో విద్యుత్తు వినియోగం ఎక్కువ కావడంతో ఇక్కడ మాత్రమే అమలు చేస్తున్నారని అనుకోవడం భ్రమే. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా అనధికార కోతలు అమలవుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజల్లో అసహనం బయలుదేరింది. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే విద్యుత్తు సరఫరా విషయంలో బాగుందన్న అభిప్రాయం బలపడే అవకాశాలు క్రమంగా మెరుగవుతున్నట్లు కనిపిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికల్లో ఈ విద్యుత్తు కోతల ప్రభావం చూపే అవకాశముంది. మెయిన్ టెయిన్స్ పేరిట ఒక్కో ఏరియాలో మూడు నుంచి నాలుగు గంటల పవర్ కట్ లను విద్యుత్తు శాఖ అధికారికంగా అమలు చేస్తుంది. అదేమంటే చెట్లు నరికివేత, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల పేరు చెప్పి ఒకే ప్రాంతంలో ఒకే నెలలో రెండు మూడు సార్లు విద్యుత్తు కోతలను అమలు చేస్తుండటంతో ఇది మెయిన్ టెయిన్స్ కాదని, కోతల్లో భాగమేనని ప్రజలు ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతుందన్న మాట వాస్తవం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. ఇక రానున్న కాలంలో మరింతగా అనధికార కోతల వేళలు పెరుగుతాయంటున్నారు. అయితే పాలకులు నిరంతరాయం విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్న ప్రకటనలు ఆచరణలో కనిపించడం లేదు. గరిష్ట ఉష్ణోగ్రతలు నిన్న ఒక్కరోజులోనే 15, 752 మోగావాట్ల విద్యుతు డిమాండ్ తెలంగాణలో ఏర్పడటంతో అధికారులు కిందా మీదా పడ్డారు. ఫిబ్రవరి నెలలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో గరిష్ట స్థాయిలో అంటే 36 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ వేసవిని తలపిస్తోంది. జనవరి చివరిలోనే మార్చి, ఏప్రిల్ నెలల్లో మాదిరిగా అధిక డిమాండ్ నమోదైంది. ఇప్పుడు ఫిబ్రవరిలో ఉష్ణోగ్రతలు పెరగడం, యాసంగి పంటల సాగు పుంజుకోవడంతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నది. గతేడాది మార్చిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు దాటగా.. ఈసారి జనవరి 31 నాటికే 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. నిరుడు జనవరిలో విద్యుత్ పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే 10% ఎక్కువైంది. ఇప్పటివరకు సదరన్ డిస్కం పరిధిలో అత్యధికంగా పీక్ డిమాండ్ 8,679 మెగావాట్లు కాగా.. ఈసారి 9,589 మెగావాట్లకు చేరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పీక్ డిమాండ్ 3,018 మెగావాట్లు కాగా.. ఈయేడు 3,334 మెగావాట్లుగా నమోదైంది. ఇక వేసవి వచ్చేసరికి ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా పీక్ డిమాండ్ 17 వేల మెగావాట్లకు చేరవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేశారు. సదరన్ డిస్కంలో 10 వేల మెగావాట్లు, గ్రేటర్ పరిధిలో 5 వేల మెగావాట్లకు డిమాండ్ చేరే అవకాశాలు కన్పిస్తున్నాయి. కరెంట్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరా చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉండాలని సర్కారు ఆదేశించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీగా 270 మిలియన్ యూనిట్ల (ఎంయూ)కు పైగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. గురువారం 273 ఎంయూలు, శుక్రవారం 277 ఎంయూలు, శనివారం 276 ఎంయూలు.. ఇలా రోజూ కరెంటు వాడకం పెరుగుతున్నది. ఇందులో 90 ఎంయూలకుపైగా జెకో ఉత్పత్తి చేస్తుండగా, సింగరేణి 26 ఎంయూలు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుంచి 129 ఎంయూలు, నేషనల్ పవర్ ఎక్చేంజీ నుంచి 42 ఎంయూలు.. ఇలా రోజువారిగా 287 ఎంయూల వరకు సేకరిస్తున్నారు. ఈ కరెంటుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఈ నెలలో యావరేజ్ గా రోజూ 300 ఎంయూలకు పైగా విద్యుత్ వినియోగం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మార్చి నాటికి అది 320 నుంచి 330 ఎంయూలకు చేరవచ్చని చెప్తున్నారు. ఈయేడు యాసంగి సాగు జోరందుకుంది. వానాకాలంలో లేటుగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా ఉన్నాయి. భూగర్భ జలాలతో బోర్లు రీచార్జ్ అయి నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వరికి రూ.500 బోనస్ ఇస్తుండటంతో రైతులు అత్యధికంగా వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. నీళ్లు తక్కువగా ఉన్నవాళ్లు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇప్పటికే యాసంగి సీజన్లో పంటల సాగు 60 లక్షల ఎకరాలకు చేరువకాగా, అది 70 లక్షల ఎకరాలు దాటే అవకాశం ఉంది.

జిల్లాలకు నోడల్ ఆఫీసర్లు

మార్చి, ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డ్ స్థాయిలో 17 వేల మెగావాట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవిలో ఏర్పడే డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారు. అవసరమైన చోట్ల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి, లైన్లను ఆధునీకరిస్తున్నారు. ప్రతి జిల్లాకు నోడల్ ఆఫీసర్లుగా సీనియర్ ఇంజనీర్లను నియమించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా స్పందించేలా విద్యుత్ కంట్రోల్ రూమ్1912ను పటిష్టం చేశారు. ఇక ఫ్యాన్లు, ఏసీల వాడకం తప్పని సరి అయింది. ఉదయం వేళ చలిగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో గీజర్ల వాడకం పెరిగిపోయింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్తు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో విద్యుత్తు శాఖ అధికారులు అనధికారిక కోతలను అమలు చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. మళ్లీ ఇన్వెర్టర్ల కాలం వచ్చేసిందంటూ నెట్టింట కామెంట్స్ వినపడుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోతే మాత్రం రేవంత్ సర్కార్ కు బ్యాడ్ నేమ్ మాత్రం వచ్చి ఎన్ని పథకాలు అమలు చేసినా తుడిచిపెట్టుకుపోతుందన్న వ్యాఖ్యలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా విద్యుత్తు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులను ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

మళ్లీ విస్తరణకు బ్రేక్....

హైదరాబాద్ : తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రివర్గంలో తీసివేతలు, కూడికలపై అధిష్టానానిదే తుది నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తనకు రాహుల్‌ంధీకి మధ్య గ్యాప్ లేదని, మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఉందన్నారు. రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాహుల్‌తో తన అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే తనకేంటి? అని, ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్టానం దృష్టిలో ఉంటాయని ఆయన అన్నారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటానని, వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవని ఆయన తెలిపారు.పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే తన లక్ష్యమని, పని చేసుకుంటూ పోవడమే తనకు తెలుసనీ ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామన్నారు. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలన్న ఆలోచన తమకు లేదన్నారు. తనకు ఉన్న అవకాశం మేరకు అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. కులగణన ఆషామాషీగా చేసింది కాదని, ఎంతో పకడ్బందీగా చేశామని సిఎం రేవంత్ తెలిపారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని కులగణన సర్వే చేశామని ఆయన అన్నారు. కులగణనతో ముస్లిం రిజర్వేషన్‌లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయ్యిందన్నారు. కులగణనతో బిసిలు ఐదున్నర శాతం పెరిగారని, బిసిలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సిఎం వివరించారు. పిసిసి కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, ఈ విషయంలో ఈ రోజు లేదా రేపు ప్రకటన ఉంటుందన్నారు.తనకు, రాహుల్ గాంధీకి మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారంపై రేవంత్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీకి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ తాను ఎప్పికప్పుడు రాహుల్ తో ఫోన్ లో మాట్లాడి రాష్ట్ర విషయాలు వివరిస్తున్నానని తెలిపారు. అది బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం మాత్రమేనని అన్న రేవంత్ తాము నిర్వహించని కులగణనపై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించడాన్నికూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ను తాము కోరలేదని కూడా ఆయన తెలిపారు. మంత్రి వర్గ విస్తరణపై... ప్రచారంపై తాము ఫోకస్ చేయడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపైనే దృష్టి సారించామని రేవంత్ రెడ్డి తెలిపారు. కులగణన సర్వేను పక్కాగా చేశామన్న రేవంత్ రెడ్డి త్వరలో దీనిపై చట్టం కూడా తెస్తామని తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

ముందుకు సాగని..భూ భారతి

హైదరాబాద్ : భూ భారతి చట్టానికి రూల్స్ మరింత ఆలస్యం అవుతున్నాయి. నెలన్నర గడుస్తున్నా ఇంతవరకు ఆ దిశగా అధికారులు కసరత్తు చేయడం లేదని తెలుస్తున్నది. భూ భారతి చట్టం అసెంబ్లీలో ఆమోదం సందర్భంగా 45 రోజుల్లోగా రూల్సీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పకడ్బందీగా ఉంటాయని తెలిపింది. పోర్టల్?లో కూడా 35 మాడ్యుల్స్?ను ఆరుకు కుదిస్తామని.. ఎలాంటి గందరగోళం లేకుండా రైతులకు యర్ర్ఫెండ్లీగా కొత్త పోర్టల్?ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్ భూ భారతి రూల్స్?ను ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది.ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్?ను రెడీ చేసే అవకాశం లేకపోవడంతో ఉన్న ధరణి పోర్టల్?లోనే మార్పులు చేయాలని నిర్ణయించారు. దీంతో సాఫ్ట్వేర్?లో మార్పులు చేయడం ఇబ్బంది అవుతుందంటూ భూ భారతి రూల్స్?ను కూడా లేట్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. రూల్స్?ను తీసుకొస్తే వెంటనే అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్కు భూ భారతి రూల్స్కు సంబంధం ఉన్నందున రూల్స్ ఫ్రేమ్ చేశాక.. పోర్టల్లో మార్పులు చేయకపోతే ఉపయోగం ఉండదనే పేర్కొంటున్నారు.పోర్టల్కు సంబంధం లేకుండా కూడా కొన్ని మార్గదర్శకాలు అమలు చేయొచ్చని సమాచారం. అయితే అటు ధరణి సాఫ్ట్ వేర్లో మార్పులు చేస్తూ ఇటు భూభారతి చట్టానికి రూల్స్ తీసుకురావడంలో వేగంగా ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ధరణి పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీగా వస్తే చాలా మంది రైతులకు తిప్పలు తప్పుతాయని అంటున్నారు. పైగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకువచ్చే కసరత్తును ప్రభుత్వం ప్రారంభించి వదిలేసింది. రూల్స్లో గ్రామ అధికారులకు కూడా రికార్డుల నిర్వహణ వంటి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్?ను ప్రైవేట్ఏజెన్సీ నుంచి పూర్తిగా ఎన్ఐసీ అధీనంలోకి గత డిసెంబర్ నెలఖారులో తీసుకువచ్చింది. అప్పటి నుంచి సర్వర్ ప్రాబ్లమ్స్?తో ఎన్ఐసీ సతమతవుతున్నది. అప్పటి నుంచి ఏదైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి.. ప్రైవేట్ కంపెనీ ఎన్ఐసీకి పూర్తిగా సహకరించడం లేదు. ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్ సొంతంగా తయారు చేద్దామంటే అదీ కుదరని పరిస్థితి నెలకొన్నది. ధరణి మాదిరి కొత్త పోర్టల్ తయారు చేయాలంటే కనీసం 7 నెలల టైం పడుతుందని అంటున్నారు. ధరణి పోర్టల్?లో భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా మార్గదర్శకాలు తీసుకువచ్చి మార్పులు చేయాల్సి ఉన్నది. ఇప్పుడున్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడమే కష్టంగా ఉన్న టైంలో భూ భారతి రూల్స్ తెచ్చి.. ధరణి సాఫ్ట్వేర్?లో అందుకు అనుగుణంగా మార్పులు చేయడం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది. ఆన్లైన్లో పహాణీ రికార్డుల నిర్వహణ వంటివన్నీ కొత్త చట్టం ప్రకారం చేయాల్సి ఉంది. అయితే ఇందుకు రూల్స్ ప్రధానం కానున్నాయి. 13బీ, 38ఈ, ఓఆర్సీ, లావణి పట్టా వంటి మార్గాలలో భూమి వచ్చినప్పుడు పాస్ పుస్తకాలు ఆర్డీఓ ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తోంది. దీనికి రూల్స్ కావాలి. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న సుమారు 9 లక్షల పైగా ఉన్న సన్న, చిన్న కారు రైతులకు సంబంధించి కూడా రూల్స్లోనే స్పష్టత దొరకనుంది. గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డు, ట్రిబ్యునళ్లు, అప్పీళ్ల వ్యవస్థ, ఏ రైతైనా ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో అప్పీల్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, అలాంటి వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సాయం అందించడం వంటివి భూ భారతి చట్టం రూల్స్ లో ముఖ్యమైనవి ఉన్నాయి.

గల్లీనుండి ఢిల్లీదాకా ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీదే గెలుపు

(తెలంగాణ గీతం) ఫిబ్రవరి 8 సంస్థాన్ నారాయణపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురం మండలంలో బీజేపీ సత్తా చాటుతాం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన %దీజీూ% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీకి పట్టం కడుతున్నారనడానికి ఇవ్వాళ వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలల ఫలితాలే సాక్ష్యమని అన్నారు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి కేవలం 5% ఓట్లు వేసి ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెలవకుండా ఢిల్లీ ప్రజలు గుండు సున్నా ఇచ్చి చిత్తుగా ఓడించారని అన్నారు తెలంగాణలో అబద్దాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా విఫలమయిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు తెలంగాణ ప్రజలు మోసపోయారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సంస్థాన్ నారాయణపురం మండలంలో భారతీయ జనతా పార్టీ జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేయడానికి సిద్దంగా ఉన్నారని,ఆ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతామని అన్నారు తధనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించినందుకు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ యాదవ్, ఒబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహా గౌడ్,జిల్లా నాయకులు వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,నందగిరి జగత్ కుమార్,తంగెళ్ల సత్తయ్య,జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,గౌల్లూరి యాదగిరి సాగర్,ఆత్మూరి రాములు,సుర్వి వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,నర్రి నర్సింహా,బూస శీను,గూడూరు మంజునాథ్ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం

ఫిబ్రవరి9ట తెలంగాణ గీతంః ప్రతినిధి పల్లె గిరి ఆమనగల్ మున్సిపాలిటీల్లో బిజెపి నాయకులు విజయోత్సవ ర్యాలీ డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయి – ఆచారి కేజ్రీవాల్ అవినీతి పాలనకు చరమగీతం పాడి, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని అవినీతిరహిత, అభివృద్ధి ప్రభుత్వానికే జై కొట్టిన హస్తినా ప్రజలు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబెర్ తల్లోజు ఆచారి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ హామీల ను ప్రజలు నమ్మలేదని ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేక ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోం దన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండే హరి ప్రసాద్, ఆమనగల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్,ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఆమనగల్ మండలం రూరల్ అధ్యక్షుడు కేకే, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, సింగం సీనయ్య,కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ నరసింహ, కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, కృష్ణా నాయక్,ఝాన్సీ శేఖర్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ సింగ్,నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎమ్ కో కన్వీనర్ రవి రాథోడ్, ఆమ్ నగర్ మండలం బీజేవైఎం అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్,కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రశాంత్, వద్దె రాజు, లక్కీ లక్ష్మణ్,బుచ్చయ్య, రమేష్ గౌడ్, శ్రీశైలం, గోజే ఆనంద్, జంగయ్య, బాబు, రాఘవేందర్, నరేందర్ రాథోడ్,శ్రీను,బాలు గోరటి గిరి, నరసింహ కృష్ణయ్య, బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

దరఖాస్తుల పేరిట ప్రజలను మోసం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం08,ఫిబ్రవరి(తెలంగాణగీతం) స్థానిక ఎన్నికల కోసమే ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరని మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత సంవత్సరం క్రితం ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నారు.కుల గణనలో వివరాలు తీసుకున్నరు.గ్రామ సభల పేరిట డ్రామా చేశారు. ఇప్పుడు మళ్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నారు. పథకాల పేరిట ఇన్నాళ్ల మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసమని అన్నారు. ప్రజా పాలన, గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా? బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్త్రం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగింది.కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూ మోసం చేస్తున్నారు.జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన ఉంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయాలన్న దానిపైనే మీ ప్రభుత్వ దృష్టి ఉంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో మీరు చేసిందేముంది.దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా,తులంబంగారం మహిళలకు 2500 పథకాలు అమలు చేయకపోతే ప్రజా క్షేత్రం లో దోషులుగా నిలబెడతమన్నారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల చంద్రయ్య, మండలపార్టీ కార్యదర్శి బహదూర్, నర్సింహ, ఇందిర,పుల్లారెడ్డి,వెంకటేష్ ,రవి,రఘుపతి,శేఖర్ ,ఐద్రి జంగారెడ్డి, కిషన్ రెడ్డి ,జానీపాషా,చిందం జంగయ్య, విజయ్,యాదయ్య,మహేందర్,ప్రకాష్ రెడ్డి ,ప్రవీణ్ నాయక్,ప్రశాంత్ యాదవ్

పార్మా సిటీ రద్దుపై రైతుల నిరసన

ఫార్మా సిటీ వద్దంటూ కోర్టుకెక్కిన రైతుల ఆందోళన
రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ గేట్ ముందు రైతుల ధర్నా
కోర్టు ఉత్తర్వుల ప్రకారం తమ పేర్లను ఆన్లైన్లో పెట్టాలి,
రైతుబంధు, రైతు భీమా వర్తింపజెయ్యాలని యాచారం మండలం మేడిపల్లి, నానక్ నగర్, తాటిపర్తి, కుర్మిద్ద రైతుల డిమాండ్
కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేత

ఇబ్రహీంపట్నం:08,ఫిబ్రవరి(తెలంగాణ గీతం) గత ప్రభుత్వ హయాంలో ఫార్మాసిటీకి తమ భూమివ్వమని కోర్టుకెక్కిన రైతులకు సెక్షన్ 15(2) ఆఫ్ 30 భూసేకరణ చట్టం 2013 ప్రకారం కలెక్టరేట్లో వివరాలకు రావలంటూ జీవీఎల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నోటీసులిచ్చారు. శనివారం యాచారం మండలం మేడిపల్లి, నానక్ నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన వందలమంది రైతులు రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్లోని కలెక్టరేట్ కు భయలుదేరగా పోలీసులు వారిని అపేందుకు యత్నించారు. అయినప్పటికి కలెక్టరేట్ గేట్ వద్దకు చేరుకొని ధర్నా చేపట్టారు. దీంతో అక్కడ భారీ బలగాలను మోహరించి బందోబస్తును ఏర్పాటు చేశారు. యాచారం గ్రామాల్లోని 240 మంది కి పైగా రైతులు వారి ఇబ్బందులను, సందేహాలను తెలిపేందుకు వ్యక్తిగతంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్లోని కలెక్టరేట్ కి శనివారం 3 గంటలకు రావాలంటూ నోటీసులను గ్రామాలకు పంపించారు. మొదట కోర్టు ఉత్తర్వులను అమలుచేసే రైతులతో మాట్లాడాలన్నారు. తమనిసన్ కోర్టుకేసులలో స్టేటర్డర్లు ఉన్నాయని తెలిపేందుకు వచ్చిన రైతులను గేట్ బయటే పోలీసులు నిలిపివేయడం తగదన్నారు. కలెక్టర్ వెంటనే రావాలంటూ నినాదాలుచేశారు. ఎన్నిరోజులైన ఇక్కడే ఉంటామని భీష్మించుకొని కూర్చున్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కలుగజేసుకొని కలెక్టర్ గారు అందుబాటులో లేనందున మరోసారి రావాలని సూచించారు. రైతులు వినకపోవడంతో కలెక్టరేట్ ఏవో సునిల్కు వినతిపత్రం అందజేసి, విషయాన్ని కలెక్టర్ గారికి చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల రైతులు ఫార్మాసిటీ వ్యతిరేఖ పోరాటసమితి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

స్వామివారిని దర్శించుకున్న సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు

ఫిబ్రవరి 9ట తెలంగాణ గీతంః ప్రతినిధి పల్లె గిరి : కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ ధర్మకర్త లు గూడ యాదగిరి నరసింహ శాస్త్రి, శ్రీనివాస మూర్తి, వేద పండితులచే అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా మాజీ సర్పంచ్,మాజీ ఎంపీపీ సిపిల్ సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ ముజ్యూర్ రహేమాన్ నాయకులు విష్ణువర్ధన్ యాదవ్,నరేందర్ గౌడ్,కటికల యాదయ్య,రాజు గుప్తా,మోహన్ రెడ్డి,సంపత్,శ్రీశైలం,శేఖర్ యాదవ్,ప్రహ్లాద్ గౌడ్,ఆంజనేయులు,లింగం,యుగేందర్ గౌడ్ భక్తులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...!!

ఈనెల 12న లయన్ డిస్టిక్ గవర్నర్ డి కోటేశ్వరరావు

ఫిబ్రవరి 9 ట తెలంగాణ గీతంః ప్రతినిధి పల్లెగిరి లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ శ్రీ డి కోటేశ్వరరావు ఈనెల 12న రంగారెడ్డి జిల్లా లోని కడ్తాల్, ఆమనగల్, తల కొండపల్లి, కేశంపేట్, నాగర్ కర్నూలు జిల్లాలోని వెల్దంద,కల్వకుర్తి మండలాల్లో పర్యటించనున్నట్లు లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి ఉదయం9 గంటలకు చేరుకొని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అనంతరం జంబుల రంగనాయకమ్మ పార్కును సందర్శిస్తారు అనంతరం కంటి క్లినిక్ మరియు లైన్స్ నేత్ర చికిత్సాలయం సందర్శిస్తారు. బస్టాండ్ సమీపంలో నిరుపేదలకు ఏర్పాటుచేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తారు. కేశంపేట మండలంలోని పాటిగడ్డ లో నిర్మిస్తున్న బస్ షెల్టర్ ను ప్రారంభిస్తారు.అనంతరం తలకొండపల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. ఎంపీపీ ఎస్ పాఠశాల లు చుక్కాపూర్, ఆమనగల్ మండల కేంద్రాల్లో పరిశీలిస్తారు. అనంతరం నాగర్ కర్నూలు జిల్లాలోని వెల్దండ మండ పరిధిలోగల కొట్ర గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను పరిశీలించి కల్వకుర్తి పట్టణంలో గల లైన్స్ దయాగ్నోస్ సెంటర్ ను సందర్శించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం శ్రీ సరస్వతి విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమాల్లో మాజీ గవర్నర్ లు లయన్ యస్.నరేందర్ రెడ్డి యుల్టీయఫ్ ఏరియా లీడర్ లయన్ జి చెన్నకిషన్ రెడ్డి లయన్ జూలూరి రమేష్ బాబు,లయన్ ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి,లయన్ సురేశ్ జగ్గాని, రీజియన్ చైర్మెన్ తెప్ప శీను, జోన్ చైర్మన్ సంపత్ జనార్దన్ రెడ్డి, జిల్లా చైర్మెన్ లు పాల్గొననున్నారు. లైన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి , పి.ఆర్.ఓ పాషా తెలిపారు.

420 హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.

ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి08 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఆరుగ్యారంటీల పథకాలుపై కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతుందని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు.శనివారం రోజున ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్ లో జరిగిన ఇబ్రహీంపట్నం మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమస్యలను ప్రభు త్వానికి విన్నవించాలంటే పోలీసులతో అరెస్టు చేయించడమే కాకుండా రైతులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో 15 ఏండ్లుగా తాను చేసిన అభివృద్ధి పనులనే నేడు కాంగ్రెస్ ఎమ్మెల్యే రంగారెడ్డి శిలాఫలకాల పేరుతో మళ్లీ ప్రారంభిస్తున్నారన్నారు. మంచాల మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో కూడా ఆయనకు తెలియదని, ఇప్పటివరకు ఒక్క రూపాయి విడుదలలేని ఎద్దేవా చేశారు. ఈ నెల 10లోపు గ్రామస్థాయిలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాల ను పూర్తి చేసు కోవాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. గతంలో కల్యాణలక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను నేరుగా అందించేవారమని, కానీ, నేడు కాం గ్రెస్ నాయకులు చెక్కుల పేరుతో గ్రామాల్లో రాజకీయం చేస్తున్న దని మండిపడ్డారు. రైతాంగాన్ని మోసం చేసిన ఘనత రేవంత్ డికే దక్కిందని ఎద్దేవా చేశారు. హామీల అమల్లో పూర్తిగా విఫల మయ్యారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పనిచేసే నాయకుడిని ఎవరూ మరిచిపోలేదని, ఏ గ్రామానికెళ్లినా ప్రజలు ఆప్యాయంగా పలుకరిస్తున్నారని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే బాగుందని అని చెప్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ మాట్లాడుతూ.. 14 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రతి కార్యకర్త సిద్ధ మై బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి,బుగ్గ రాములు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.